క్లుప్తంగా

ఆయుష్మాన్ భారత్ క్లినిక్‌లో ఉచిత సేవలు

టంగుటూరు: ఆయుష్మాన్ భారత్ క్లినిక్‌ల ద్వారా ఉచితంగా సేవలు అందుతాయని డీఎంహెచ్ఓ డాక్టర్ రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. ఆయుష్మాన్ భారత్ 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక పీహెచ్‌సీలో డీఎంహెచ్ఓ డాక్టర్ రాజ్యలక్ష్మి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీవైఎంహెచ్ఓ డాక్టర్ మాధవీలత, డీపీఎంఓ డాక్టర్ వాణీశ్రీ,, పీహెచ్‌సీ డాక్టర్ ప్రసాద్‌బాబు, బాలాజీ అశోక్, సీహెచ్ఓ వెంకటేశులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

నాడు-నేడుతో మహర్దశ

పామూరు: నాడు- నేడుతో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ పట్టిందని ఎంపీపీ గంగసాని లక్ష్మి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. పామూరు అంకాళమ్మవీధిలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం పలుకూరి భవాని అధ్యక్షతన శుక్రవారం రూ.38 లక్షల నిధులతో పాఠశాల పునర్‌నిర్మాణానికి భూమిపూజ చేశారు. సర్పంచ్ రాగమ్మ, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, కల్లూరి రామిరెడ్డి, షేక్.ఖాదర్‌బాషా, జి.వెంకటేశ్వరరెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

కిరాణా దుకాణం దగ్ధం

పామూరు: విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కిరాణా దుకాణం దగ్ధమైంది. ఈ ఘటన శుక్రవారం రాత్రి మండలంలోని వగ్గంపల్లెలో జరిగింది. వివరాల్లోకి వెళితే..గ్రామానికి చెందిన జంబు వేణుగోపాల్ కిరాణా దుకాణం నిర్వహించడంతో పాటు దుకాణం బయట బాటిళ్లలో విడిగా పెట్రోల్ అమ్మకాలు సాగిస్తున్నాడు. కాగా దుకాణంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌ై మంటలు చెలరేగి దుకాణంలోని నూనె ప్యాకెట్లతో పాటు సమీపంలో దుకాణం ముందు ఉన్న పెట్రోల్ బాటిల్స్ అంటుకుని దుకాణం పూర్తిగా కాలిపోయింది. ప్రమాదంలో అదృష్ట వశాత్తు ఎవ్వరికి ఎలాంటి ప్రమాదం చోటచేసుచేసుకోకపోగా రు.5 లక్షల విలువైన వస్తువులు కాలిపోయాయి.

యువకునిపై హత్యాయత్నం!

జరుగుమల్లి(సింగరాయకొండ): పాత కక్షల నేపథ్యంలో ఓ యువకునిపై నలుగురు యువకులు హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన శుక్రవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన ఈనెల 12వ తేదీ బుధవారం రాత్రి 11 గంటల సమయంలో జరుగుమల్లి మండలం కె.బిట్రగుంట పంచాయతీ పరిధిలోని భారత్ పెట్రోల్ బంక్ సమీపంలోని పశువుల కొష్టం వద్ద చోటుచేసుకుంది. నిందితుల్లో ఒకరిని స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. వివరాలు.. కె.బిట్రగుంట గ్రామానికి చెందిన పెరుగు నాగేశ్వరరావు, కుంచాల మహేశ్వరరావు మధ్య స్థల వివాదం ఉంది. ఈ తరుణంలో నాగేశ్వరరావును హతమార్చేందుకు మహేశ్వరరావు ముగ్గురు యువకులకు రూ.లక్ష సుపారీ ఇచ్చాడు. పెట్రోల్ బంకు సమీపంలో పశువుల షెడ్ వద్దకు నాగేశ్వరరావు రాత్రిపూట ఆవులను తోలుకెళ్తుండగా కాపు కాచిన మహేశ్వరరావు, ముగ్గురు యువకులు దాడి చేశారు. ఇద్దరు యువకులు నాగేశ్వరరావు కాళ్లు ఒడిసి పట్టుకోగా మిగిలిన ఇద్దరు తమ వెంట తెచ్చుకున్న ప్లాస్టిక్ తాడును మెడకు బిగించి హత్యాయత్నం చేయబోయారు. నాగేశ్వరరావు పెనుగులాడి బిగ్గరగా అరవడంతో స్థానికులు వచ్చేలోగా ఆ నలుగురు పారిపోయే ప్రయత్నం చేశారు. వీరిలో ఒకరిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపారు.


టంగుటూరులో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వరికూటి


అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ వెంకయ్య


కనిగిరిలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న చైర్మన్ గఫార్, ఎంపీపీ ప్రకాశం తదితరులు

బడుగుల ఆశాజ్యోతి అంబేడ్కర్

కనిగిరి రూరల్: అణగారిన వర్గాల ఆరాధ్య దైవం డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ అని మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా వైఎస్సార్ సీపీ శ్రేణులు స్థానిక ఒంగోలు బస్టాండ్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. సీహెచ్ సాల్మన్ అధ్యక్షతన జరిగిన సభలో ఏఎంసీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాలకనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారన్నారు. ఏపీ మెడికల్ కౌన్సిల్ మెంబర్ పెరుగు మురళీ, వైస్ చైర్మన్ మాణిక్యరావులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల్లో చైతన్యం నింపేందుకు అంబేడ్కర్ చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు రంగనాయకులరెడ్డి, సంగు సుబ్బారెడ్డి, ఎస్వీ గోవర్ధన్‌రెడ్డి, వేల్పుల వెంకటేశ్వర్లు, ఎస్సీసెల్ జిల్లా నాయకులు సీహెచ్ కిషోర్, చింతంగుంట సాల్మన్, జీవరత్నం, కాసుల గురవయ్య, మోహన్ రావు, కాశయ్య, కౌన్సిలర్లు, నేతలు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజా, దళిత సంఘాల నాయకులు, అధికారులు, నేతలు అంబేడ్కర్‌కి నివాళులర్పించారు. ఎంపీడీఓ కార్యాలయం, సచివాలయాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, ఎంపీడీఓ జీవీ క్రిష్ణారావు మాట్లాడుతూ డాక్టర్ అంబేడ్కర్ ప్రపంచ మేధావి వర్గంలో గొప్ప నాయకుడన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని కొనియాడారు. మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, ఎంపీడీఓ జీవీ క్రిష్ణారావు, మండల పార్టీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, యూత్ అధ్యక్షుడు భవనం క్రిష్ణారెడ్డి, మండల సర్పంచ్ సంఘ అధ్యక్షుడు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యుడు షేక్ మౌలాలీ, మాజీ జెడ్పీటీసీ సభ్యులు పాశం వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ కత్తిరాజావు, ఏరువ వెంకటరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సీపీఎం నాయకుడు బడుగు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పామూరు: భారత రాజ్యాంగ రూపకల్పనకు, దళితుల అభ్యున్నతికి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కృషి ఎనలేనిదని ఎంపీపీ గంగసాని లక్ష్మి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి పేర్కొన్నారు. అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైస్ ఎంపీపీ ఏసురత్నం, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, కోఆప్షన్ నాయబ్‌రసూల్, సచివాలయ కన్వీనర్ ఖాదర్ బాషా, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య, బద్దిపూడి మార్కు, ఓగూరి ఏడుకొండలు, శ్రీరాం శ్రీను, ముసలయ్య, చెనికల శ్రీను, పిన్నిక రత్తయ్య పలువురు నాయకులు పాల్గొన్నారు. ఉపాధ్యాయ, బీజేపీ, సీపీఐ, సీపీఎం, బీఎస్పీ సంఘాల ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సీఎస్‌పురం(పీసీపల్లి): మండలంలోని అన్ని గ్రామాల్లో అంబేడ్కజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయం , మండల పరిషత్ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య ఆధ్వర్యంలో, ఎమ్మార్సీలో ఎంఈఓ జె.ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేడ్కర్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి పాలకొల్లు వెంకటేశ్వర రెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, యూత్ అధ్యక్షుడు అటిలయ్య, సర్పంచ్‌ల సంఘం జిల్లా కార్యదర్శి అల వెంకటేశ్వర్లు, బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, షేక్ ఖాజా, సవరం రాజేష్, హెచ్‌ఎం బి.డేవిడ్, ఎస్సై పి అనిల్ కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వెలిగండ్ల: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని సర్పంచ్ తాతపూడి సురేష్ అన్నారు. మండలంలోని వెలిగండ్ల, మొగుళ్లూరు, గుడిపాటిపల్లె గ్రామాల్లో శుక్రవారం అంబేడ్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సురేష్‌బాబు మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. వెలిగండ్లలో సర్పంచ్ తాతపూడి సురేష్‌బాబు, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో, గుడిపాటిపల్లెలో సర్పంచ్ కటికల రిబ్కా, మొగుళ్లూరులో గూడూరి అనిల్ బాబు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. సచివాలయ మండల కన్వీనర్ పొల్ల సుబ్రమణ్యం, సింగిల్‌విండో డైరెక్టర్ టి.నాని, వైఎస్సార్‌సీపీ నాయకులు గూడూరి అనిల్‌బాబు, కటికల రిబ్కా, వెంకటరత్నం, ఎంపీటీసీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. వెలిగండ్ల, హెచ్‌ఎంపాడు జెడ్పీటీసీ సభ్యులు గుంటక తిరుపతిరెడ్డి, దద్దాల నారాయణ, మండల సచివాలయాల కన్వీనర్ పొల్లా సుబ్రహ్మణ్యం, వైఎస్సార్ సీపీ నాయకులు వై నాగూర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ జయంతి వేడుకలను శుక్రవారం వివిధ పార్టీలు, ప్రజా, దళిత, బహుజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సీపీఐ, డీహెచ్‌పీహెచ్ ఆధ్వర్యంలో జరిగిన సభలో వై రవీంద్రబాబు, సయ్యద్‌యాసీన్, డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు పందిటి మోహన్, జీపీ రామారావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశా కిరణం అంబేడ్కర్ అని కీర్తించారు. దళిత సంఘాల, బహుజన సంఘాలు, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సభలో జి.రవికుమార్, స్వర్ణబాబు, ప్రేమ్‌కుమార్, టీపీ ప్రతాప్, ఎల్ ఆంథోని, దద్దాల శ్రీనివాసులు, రాజ్‌కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్ మహోన్నతుడని కొనియాడారు. న్యాయవాదుల బార్ అసోసియేషన్ సంఘం ఆధ్వర్యంలో అంబేడ్కర్‌కు నివాళిలర్పించారు. అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పాశం పిచ్చయ్య, బాల నారాయణలు మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ అంబేడ్కర్ అన్నారు. సీహెచ్ సాల్మన్, కిషోర్, విద్య యాదవ్, షాహిద్, అబ్దుల్ ఫయాజ్, మోహన్ తదితరులున్నారు. అంబేడ్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఒంగోలు బస్టాండ్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద అల్పాహార విందును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సంఘ నాయకులు విజయరామరాజు, ఎస్కే రసూల్, పల్లా మాలకొండ్రాయుడు, గడ్డి నర్సింహులు, కే పెద్దన్న, పచ్చవ చంద్రశేఖర్, ఎల్‌వీసీ నారాయణ, బాలమదార్ తదితరులున్నారు. అంబేడ్కర్ జయంతి వేడుకలను స్థానిక వైఎస్సార్ రోడ్డులోని యోగా మందిరంలో మదర్‌థెరిస్సా, మానవతా సంస్థల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం డాక్టర్ గురుబ్రహ్మం ఆర్థిక సాయంతో పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, వైద్యులు పెరుగు మురళీకృష్ణా, మర్రి ధనుంజయుడు, కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, మాజీ వైస్ చైర్మన్ వీవీఆర్ మనోహర్‌రావు, సంస్థల అధ్యక్ష, కార్యదర్శులు, సమితి సభ్యులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాలు కొనసాగిద్దాం

టంగుటూరు: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలను కొనసాగిద్దామని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో చిత్రపటానికి, బొమ్మల సెంటర్‌లో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ అజిత, రెవెన్యూ కార్యాలయంలో చిరంజీవి తదితరులు నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు, మండల జేసీఎస్ కన్వీనర్ చింతపల్లి హరిబాబు, రాష్ట్ర ఎంబీసీ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, సింగరాయకొండ వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, వైఎస్సార్ టీఎఫ్ నాయకులు సూదనగుంట వెంకటస్వామి, కొండపి ఏఎంసీ డైరెక్టర్లు టంగుటూరి రామకృష్ణ, కొమ్ము సురేంద్ర, పల్లాల శివకోటిరెడ్డి, శివాలయం ట్రస్టు బోర్డు చైర్మన్ గొల్లపూడి సునీత తదితరులు పాల్గొన్నారు.

- స్థానిక బొమ్మల సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పీడీసీసీబీ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ బీసీ విభాగం జోనల్ ఇన్‌చార్జి బొట్ల రామారావు, ఎంపీటీసీ దేవరపల్లి వరుణ్ తదితరులు పాల్గొన్నారు.
- **సింగరాయకొండ:** స్థానిక పోలీస్‌స్టేషన్ సెంటర్లో అంబేడ్కర్ విగ్రహానికి వరికూటి అశోక్‌బాబు, పీడీసీసీ బ్యాంకు చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, వైఎస్సార్‌సీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, ఎంపీపీ కట్టా శోభారాణి, వైస్ ఎంపీపీ రవికుమార్‌రెడ్డి, సర్పంచ్ తాటిపర్తి వనజ, యన్నాబత్తిన చిన్నా, శ్రీహరిరెడ్డి, పార్టీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, ఎస్సై షేక్ ఫిరోజ్‌ఫాతిమా, ప్రజాప్రతినిధులు నివాళులర్పించారు. వరికూటి అశోక్‌బాబు, ఆయన సతీమణి లక్ష్మి అవయవదాన వీలునామా రాసి రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధికి వీలునామా అందజేశారు. మూలగుంటపాడు వెంకటేశ్వరకాలనీలో అంబేడ్కర్ విగ్రహానికి వరికూటి, అశోక్‌కుమార్‌రెడ్డి నివాళులర్పించారు. సింగరాయకొండ, మూలగుంటపాడు, పాతసింగరాయకొండలో సర్పంచ్‌లు తాటిపర్తి వనజ, డాక్టర్ శివరామిరెడ్డి, వల్లూరి రాజ్యలక్ష్మి అంబేడ్కర్‌కు నివాళులర్పించారు.
- **పొన్నలూరు:** ఉప్పలదిన్నెలో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో వరికూటి అశోక్‌బాబు పాల్గొని నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, మన్నెం చిన వెంకటేశ్వర్లు, మన్నెం రవణయ్య, కట్టా కరుణాకర్, కౌలు వాసు, దాసరి రవి, నవులూరి మధు తదితరులు పాల్గొన్నారు. స్థానిక ఉపాధి హామీ కార్యాలయంలో భారత రాజ్యాంగం పుస్తకాలను ఏపీఓ మాచర్ల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.
- **మర్రిపూడి:** మండలంలోని చిమట గ్రామంలో అంబేడ్కర్ విగ్రహానికి దళిత సంఘాల నాయకులు ఎం.బసవయ్య, బీడీ కిషోర్‌కుమార్ తదితరులు నివాళులర్పించారు. అంబేడ్కర్ సేవలను కొనియాడారు.
- **కొండపి:** అంబేడ్కర్ జయంతి సందర్భంగా జగ్జీవన్‌రామ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని కొండపి సీఐ మాతాంగి శ్రీనివాసరావు శుక్రవారం ప్రారంభించారు. ముందుగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. 20 మంది యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఎస్సై వైవీ రమణయ్య, విరాట్‌బాబు, బ్రహ్మయ్య, విజయచంద్ర, జాలయ్య తదితరులు పాల్గొన్నారు.


కనిగిరిలో చీరలు పంపిణీ చేస్తున్న డాక్టర్ గురుబ్రహ్మం, చైర్మన్ గఫార్ తదితరులు


సింగరాయకొండలో అంబేడ్కర్ విగ్రహానికి గజమాల వేస్తున్న వరికూటి


వెలిగండ్లలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నేతలు


పొన్నలూరులో భారత రాజ్యాంగం పుస్తకాలను పంపిణీ చేస్తున్న నాయకులు


కొండపిలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న సీఐ శ్రీనివాసరావు


హనుమంతునిపాడులో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు


పామూరులో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రజా సంఘాల నేతలు


సీఎస్‌పురం వైఎస్సార్ సీపీ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న నేతలు

జగనన్నే మా భవిష్యత్తు

పొన్నలూరు: మండలంలోని ఉప్పలదిన్నెలో శుక్రవారం జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించి ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు. పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, మన్నెం చిన వెంకటేశ్వర్లు, కట్టా కరుణాకర్, మన్నెం రమణయ్య, కౌలు వాసులు, తుమ్మా మల్లికార్జున, దాసరి రవి, మెండా శ్రీరాములు, గృహసారథులు పాల్గొన్నారు.

సింగరాయకొండ: మండలంలోని బింగినపల్లిలో శుక్రవారం వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. సింగరాయకొండలోని సుందర్ నగర్‌లో సర్పంచ్ తాటిపర్తి వనజ ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ఎంపీటీసీలు సోమిశెట్టి వాసవీదేవి, మసనం వెంకటరత్నం, షేక్ షకీలా పాల్గొన్నారు.

టంగుటూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలన స్వర్ణయుగాన్ని తలపిస్తోందని, ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. టంగుటూరు 3వ సచివాలయం పరిధిలోని వాణి నగర్‌లో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు, మండల జేసీఎస్ కన్వీనర్ చింతపల్లి హరిబాబు, రాష్ట్ర ఎంబీసీ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, వైఎస్సార్ టీఎఫ్ నాయకులు సూదనగుంట వెంకటస్వామి, స్థానిక నాయకులు తన్నీరు చినవీరనారాయణ, సచివాలయ కన్వీనర్, ఎంపీటీసీలు బొడ్డు వాసంతి, కొమ్ము ప్రభుదాసు పాల్గొన్నారు.


ఉప్పలదిన్నెలో మహిళ అభిప్రాయం తెలుసుకుంటున్న అశోక్‌బాబు

వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా పనిచేయాలి

పొన్నలూరు: వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా గృహ సారథులు పనిచేయాలని ఆ పార్టీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు సూచించారు. మండలంలోని ఉప్పలదిన్నె గ్రామంలో శుక్రవారం కాఫీ విత్ గృహసారథి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ.. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా గృహ సారథులు పర్యవేక్షించాలన్నారు. వలంటీర్లను సమన్వయం చేసుకుని వారి పరిధిలోని ప్రతి గృహాన్ని సందర్శించి పథకాలు, అభివృద్ధిని వివరించాలన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి అండగా నిలిచేలా ప్రజలను చైతన్యవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, మన్నెం చిన్నవెంకటేశ్వర్లు, కట్టా కరుణాకర్, మన్నెం రమణయ్య, దాసరి రవి, తుమ్మా మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.


ఉప్పలదిన్నెలో గృహ సారథి నివాసంలో మాట్లాడుతున్న అశోక్‌బాబు

ఉపాధ్యాయ నియామకాలపై హర్షం

వెలిగండ్ల: 1998 డీఎస్సీ ఉపాధ్యాయ నియామకాలపై వైఎస్సార్ టీఎఫ్ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు గుజ్జుల తిరుపతిరెడ్డి, నాయకులు హర్షం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న డీఎస్సీ 1998 అభ్యర్థులకు ఉద్యోగం ఇచ్చి వారి కుటుంబాల్లో వెలుగులు నింపిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ టీఎఫ్ జిల్లా నాయకులు నానికొమ్ము జగన్‌మోహన్‌రెడ్డి, ఆవుల శ్రీనివాసరెడ్డి, దేవిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు


పాలేటిపల్లిలో జగనన్న స్టిక్కర్లు అంటిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు


వాలిచర్లలో ఇంటింటికీ జగనన్న స్టిక్కర్లు అంటిస్తున్న కన్వీనర్లు, గృహ సారథులు


పథకాలను వివరిస్తున్న వైస్ చైర్మన్ మాణిక్యరావు

కనిగిరి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని మున్సిపల్ వైస్ చైర్మన్ రాచపుడి మాణిక్యరావు అన్నారు. పట్టణంలోని 15వ వార్డులో శుక్రవారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. వైస్ చైర్మన్ మాణిక్యరావు, కోఆప్షన్ సభ్యుడు అబ్రహం లింకన్, కన్వీనర్లు, గృహ సారథులు ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు. 10వ వార్డులో జరిగిన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో కౌన్సిలర్ దాసరి పద్మ, కన్వీనర్లు సయ్యద్ నాయబ్ రసూల్, దాసరి మురళీ, ఖాదర్, ఖాదర్ ఖాన్, రమా, షకీలా, హుస్సేన్, అబ్జల్, నాగరాజు, నాగ, సాయి, నరేష్, నరేంద్ర, సురేంద్ర పాల్గొని ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాలను వివరించారు. 16వ వార్డులో కౌన్సిలర్ పులి విజయలక్ష్మి, కన్వీనర్లు పులి శ్రీను, దత్తు, బాల గురవమ్మలు ఇంటింటికీ తిరిగారు. 9వ వార్డులో కన్వీనర్లు నాగూర్‌వలి, డాక్టర్ రసూల్, నాగూర్‌బీ, భారతీలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంట్లో వివరించారు.

హనుమంతునిపాడు: మండలంలోని వాలిచర్ల గ్రామంలో శుక్రవారం జగనన్నే నా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహించారు. మండల మాజీ సర్పంచ్‌ల సంఘ అధ్యక్షురాలు గాండ్లపర్తి అంజలి, గాండ్ల పర్తి ఆదినారాయణ మరియు సచివాలయ కన్వీనర్లు, గృ హ సారథులు ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కత్తి మరియ బాబు, మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాసరవలి, ఎంపీటీసీ గాలం ఆదిలక్ష్మి, ఉపసర్పంచ్ ఆర్ వెంకటరెడ్డి, రైతు సంఘ పాదువు గ్రూపుల చైర్మన్ గాండ్ల పర్తి వెంకటేశ్వరెడ్డి, గృ హ సారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

పీసీపల్లి: మండలంలోలి పాలేటిపల్లిలో జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకుడు కె.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం గత చంద్రబాబు ప్రభుత్వానికి ప్రస్తుత జగనన్న ప్రభుత్వానికి తేడాలని వివరించారు. లబ్ధిదారుల అభీష్టం మేరకు ఇళ్లకు జగనన్న స్టిక్కర్లు అంటించారు. కార్యక్రమంలో గృహ సారథులు, వలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎంగా చూడటమే లక్ష్యం

● కొండపి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ వరికూటి అశోక్‌బాబు

కొండపి: వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవడమే మన లక్ష్యమని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ వరికూటి అశోక్ బాబు అన్నారు. మండలంలోని గురప్పడియ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా వైఎస్సార్ విగ్రహంతోపాటు, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు ఆళ్ల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో అశోక్‌బాబుకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఈ ప్రభుత్వంలో ఏ కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరిందో తెలుపుతూ అధికారులతో కలిసి బ్రోచర్లను అందజేశారు. గ్రామంలో పలు సమస్యలను తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వరికూటి మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రతి పేద వారికి లబ్ధి చేకూరిందన్నారు. చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్ ఎన్ని కుయుక్తులు పన్నినా మళ్లీ రాష్ట్ర ప్రజలు వైఎస్సార్‌సీపీకి పట్టం కడతారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండలపార్టీ అధ్యక్షుడు గోగినేని వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ మారెడ్డి అరుణకుమారి, సర్పంచ్ ఆళ్ల సుజాత, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆళ్ల శ్రీనివాసరెడ్డి, భీమనాదం వెంకటరెడ్డి, అధికారులు, వాలంటీర్లు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.


ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తున్న వరికూటి అశోక్‌బాబు